1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా శ్రావణ్‌కుమార్

- బాధ్యతలు స్వీకరించడంతో సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి



ఎస్ఈకి సన్మానం

మంచిర్యాల జిల్లా నుండి కామారెడ్డి జిల్లా అధికారిగా బదిలీపై ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ఎన్. శ్రావణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ గురువారం ఎస్ఈకి సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఎం రాజన్న, జిల్లా కార్యదర్శి సాయ గౌడ్, జేఏసీ చైర్మన్ బ్రహ్మం, డివిజన్ అధ్యక్షులు రఘు కుమార్, లక్ష్మణరావు, ప్రతినిధులు చంద్రకాంత్, రహీం ,కిషన్ తదితరులు హాజరైనారు. గతంలో ఎస్ఈగా పనిచేసిన రమేష్ కరీంనగర్ జిల్లా ఎస్ఈగా బదిలీ అయ్యారు.

సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

- మంత్రి తుమ్మలను కలిసిన సీనియర్ ఏఈఓలు

నవతెలంగాణ-రామారెడ్డి



తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం రాత్రి సీనియర్ గ్రామ వ్యవసాయ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, క్షేత్రస్థాయిలో గల సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీనియార్టీ ప్రకారం ఫైల్ ను తయారుచేసి అందించాలని ఉన్నతాధికారులకు ఆదేశించినట్లు ఏఈఓ లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సుముఖత చూపినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి సీనియర్ ఏఈఓ , అన్నారం ఎఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ ఇలాగేనా..?

- పగిలిన మరుగుదొడ్లి బేసిన్‌లు
- నీటి సౌకర్యం లేక కంపు కొడుతున్న వైనం
- పగిలిన ఫ్లోర్ టైల్స్
- ఏడంతస్తుల మేడకు రెండు లిఫ్టులే
- ఐద్వా ఆధ్వర్యంలో సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి



ఆస్పత్రిలో ఓ మరుగుదొడ్డి దుస్థితి



పగిలిన ఫ్లోర్.. మట్టి, దుమ్ముతో రోగులకు మరింత అవస్థ

నవతెలంగాణ-కంఠేశ్వర్

బయట నుంచి చూస్తే ఏడంతస్తుల అద్దాల మేడ. కానీ లోపలికి వెళ్లి చూస్తేగానీ అసలు విషయం బోధపడదు. మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేక కంపు కొడుతున్నాయి. ఫ్లోర్ టైల్స్ పగిలి దుమ్ములేస్తుంది. బెడ్స్ విరిగిపోయాయి. చూసేందుకు నాలుగు లిఫ్టులున్నా.. పని చేసేవి రెండే. రాత్రి వేళ మాత్రం ఒకటే ఉపయోగంలో ఉంటుంది. సకాలంలో స్కానింగ్ రిపోర్టులు ఇవ్వక, అందుబాటులో మందులు లేక రోగులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అంత పెద్ద ఆస్పత్రి నిర్వహణ ఇంత దారుణంగా ఉంటే ఎలా అని ఐద్వా నాయకులు ప్రశ్నిస్తున్నారు. గురువారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ, వార్డులను పరిశీలించగా.. పలు అంశాలు వారి దృష్టిలోకి వచ్చాయి. వాటిని పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు.

ప్రతి అంతస్తులో సమస్యలు

ఐద్వా పరిశీలనలో పలు అంశాలను గుర్తించారు. ప్రతి అంతస్తుల్లో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఫస్ట్ ఫ్లోర్ డెలివరీ వార్డుల్లో కనీసం కూర్చునేందుకు స్టూళ్లు లేవు. రోగులు వారి వెంట తెచ్చుకునే వస్తువులు పెట్టుకునేందుకు రాక్స్ లేకపోవడం గమనార్హం.

సెకండ్ ఫ్లోర్‌లో బెడ్స్ విరిగిపోయి ఉన్నాయి. జనరల్ వార్డులో బాత్రూంలో వాటర్ రావట్లేదు. దీనికి తోడు బాత్‌రూం బేసన్ పూర్తిగా విరిగిపోయి ఉండటం గమనార్హం. పలు బెడ్స్ సైతం విరిగిపోయి ఉన్నాయి. థర్డ్ ఫ్లోర్ లో బెడ్స్ తక్కువగా ఉన్నాయి. ఫోర్త్ ఫ్లోర్‌లో ఫ్లోర్ టైల్స్ పగిలిపోయి ఉంది. ర్యాంప్ మీదుగా అంతస్తులకు వెళ్తున్నా కొద్దీ మూలలు కంపువాసన కొడుతున్నాయి. క్లీనింగ్ చర్యలు చేపట్టకపోవడంతో దుర్వాస వెదజల్లుతుంది.

ఏడు ఫ్లోర్‌లకు రెండు లిఫ్టులే

ప్రభుత్వాసుపత్రిలో మొత్తం ఏడు అంతస్తులు ఉన్నాయి. అయితే మొత్తం నాలుగు లిఫ్టులున్నా. అందులో రెండింటినే వినియోగిస్తున్నారు. ఉదయం వేళల్లో రోగులు ఎక్కువగా తాకిడి ఉన్న సమయాల్లో పై అంతస్తులకు వెళ్లేందుకు రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క లిఫ్టు పైనకు వెళ్లి కిందకు వచ్చే వరకు చాలా సమయం తీసుకుంటుండటంతో అక్కడే కూలబడిపోతున్నారు. మెట్లు ఎక్కే ఓపిక లేక, లిఫ్టులు వినియోగించుకునేందుకు వీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో అయితే ఒకటే లిఫ్టు పని చేస్తుండటం గమనార్హం.

నీటి సౌకర్యం లేమి

ప్రతి వార్డులో కూడా సింకులు ఏర్పాటు చేశారు. కానీ అందులో నీటి వసతి లేదు. నీటి వసతి సక్రమంగా లేకపోవడంతో మరుగుదొడ్లను వినియోగించుకునేందుకు వీలు లేకుండా పోతోంది.

స్కానింగ్ ఇష్టారాజ్యం.. మందుల కొరత

క్యాజువల్‌గా వచ్చి చూపెట్టుకొని వెళ్లే పేషెంట్స్‌కి స్కానింగ్ తీయాల్సి వస్తే డాక్టర్ ఏమో స్కానింగ్ తీసి ఆ తర్వాతనే మెడిసిన్ రాస్తాము అని డాక్టర్ చెప్తున్నారు. స్కానింగ్ సెంటర్ లో ఉన్న సిబ్బంది ఏమో రెండు,మూడు రోజుల తర్వాత రావాలని చెప్పుండటం గమనార్హం. పర్యవేక్షణ సక్రమంగా లేక.. సిబ్బంది పని తీరు ఇష్టారాజ్యాంగా మారినట్టయింది. అవస్థ పడుతూ ఆస్పత్రికి వచ్చిన వారికి రెండుమూడు రోజుల తర్వాత రావాలని సూచిస్తే.. వారికి ఉపశమనం ఎలా లభిస్తుందని ఐద్వా నాయకులు ప్రశ్నించారు. అలాగే జనరల్‌గా సీజనల్ వ్యాధులు వస్తున్నా వారికి మెడిసిన్ రాసిస్తున్నారు. కానీ అక్కడ మాత్రం మెడిసిన్ పరిమితంగానే ఉంది. అక్కడ మందులు లేకపోవడంతో బయట తీసుకోమని రోగులకు చెప్తున్నారని ఐద్వా నాయకులు తెలిపారు.

ఇవే కాకుండా అనేక సమస్యలు వేధిస్తున్నాయని, ఆస్పత్రి నిర్వహణపై డీఎంఅండ్‌హెచ్‌వోతో పాటు ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. పట్టించుకోకుంటే పేదలకు ఆస్పత్రిలో సౌకర్యాలు లేకుండా పోతాయని, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిఎంహెచ్ఓ ప్రత్యేక దృష్టి పెట్టాలని లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరార్స్ కటారి లావణ్య, చౌదర్పల్లి వనజ, నగర నాయకురాలు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.









రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఐద్వా నాయకులు.. పగిలిన టైల్స్ పరిశీలన.. మరో మరుగుదొడ్డి దుస్థితి.. ఆస్పత్రి పరిసరాల్లో అపరిశుభ్రం

గిరిరాజ్ కాలేజీకి బస్సు నడపండి

- డిపో మేనేజర్ జానీ రెడ్డికి ఎస్ఎఫ్ఐ వినతి



డిపో మేనేజర్‌కు బస్సు కోసం వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గిరిరాజ్ డిగ్రీ కాలేజీకి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్సు డిపో మేనేజర్ జానీరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి గిరిరాజ్ కళాశాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల సంతకాల సేకరణను డిపో మేనేజర్ కి అందించారు. ఒకపక్క ఆటో రవాణా వల్ల విద్యార్థులు రోజుకు దాదాపు 100 రూపాయలు ఖర్చు పెడుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ చూపి బస్సులు నడిపిస్తే గిరిరాజ్ కళాశాల విద్యార్థులకు చార్జీల మోత తప్పుతుందని వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. దీంతో డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి రవాణా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా కమిటీ సభ్యులు దినేష్ , చక్రి, సుజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రం మొత్తం నిజాంసాగర్ వైపు చూసేలా అభివృద్ధి చేయాలి

టూరిజం డెవలప్‌మెంట్‌కు 12.5 ఎకరాల భూమి కేటాయింపు



టూరిజం ఎస్టేట్ అధికారికి భూమి కేటాయింపు పత్రాలు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజాంసాగర్

రాష్ట్రం మొత్తం నిజాంసాగర్ వైపు చూసే విధంగా నిజాంసాగర్ టూరిజం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ అధికారులను కోరారు. మండల కేంద్రంలోని ప్రాజెక్ట్ దగ్గర గోల్ బంగ్లా ప్రాంతంలో గల సర్వే నంబర్ 121/2ఏ లో గల 12.5 ఎకరాల భూమిని టూరిజం డెవలప్మెంట్ కోసం ప్రభుత్వం కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్ర టూరిజం ఎస్టేట్ అధికారికి భూమికి సంబంధించిన పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం మరింతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టూరిజం సంబంధించిన పనులను తొందర్లోనే ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి బిక్షపతి, నీటిపారుదల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివ,రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సాయిబాబా,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

వడ్డీ వ్యాపారుల తీరుపై భగ్గుమన్న ఆర్యవైశ్యులు

వేధింపులకు పాల్పడ్డ బీజేపీ నాయకుడి సస్పెండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



వడ్డీ వ్యాపారుల వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. రోజురోజుకు వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల తీరును నిరసిస్తూ జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు గురువారం నగరంలో నిరసన వ్యక్తం చేశారు.

వివరాలు మెయిన్‌లో..

మాటల్లో ధర్మం.. చేతల్లో అధర్మం

- బీజేపీ నాయకుల తీరుపై సర్వత్రా విమర్శలు
- తండ్రీకూతురు ఆత్మహత్యకు కారకుడైన రోషన్.. బీజేపీ నాయకుడు

నవతెలంగాణ-నిజామాబాద్



బీజేపీ నాయకులు దేశం కోసం ధర్మం కోసం అంటూ వల్లెవేస్తుంటారు. మాటల్లో ధర్మం పాటించాలని చెబుతూ చేతల్లో అధర్మం, అంతకుమించి నీచంగా దిగజారి ప్రవర్తిస్తున్నట్టు పలు ఘటనలు తేటతెల్లం చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. తీసుకున్న అప్పుకు అసలుకు మించి వడ్డీ, చక్రవడ్డీ చెల్లించాలని ఓ కుటుం బాన్ని చిన్నా భిన్నం చేసిన వ్యక్తుల్లో ఒకరు రోషన్ బీజేపీ నాయకుడు కావడం గమనార్హం. డబ్బులు చెల్లించకపోతే ఇంటికి వచ్చి వయసులో ఉన్న కూతురితో పాటు ఆడవాళ్లను అవమానించే విధంగా చేస్తామని బెదిరించడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉప్పలించి వేణు ఆయన భార్య అనురాధ, కూతురు పూర్ణిమ బాసరలో దూకిన విషయం విదితమే. అనురాధను స్థానికులు రక్షించగా.. తండ్రీకూతురు మృతిచెందారు. కాగా అనురాధ ఫిర్యాదు మేరకు ఒకటో టౌన్‌లో కేసు నమోదు అయినట్టు సమాచారం. బీజేపీ నాయకుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా సదరు నాయకుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం గమనార్హం.

రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

నేటి రక్తదాన శిబిరానికి యువకులు ముందుకు రావాలని మున్సిపల్ చైర్ పర్సన్ సూచన



రక్తదాన శిబిరం కరపత్రం ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి పురపాలక సంఘం,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం కరపత్రాలను ఆవిష్కరించ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని, రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. 20 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ రానున్నారని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు. రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్ హైమద్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ, కొడిశాల శివకుమార్ పాల్గొన్నారు.

సర్వేవివరాలతో 'సంక్షేమానికి' ప్రణాళిక

- తప్పులు లేకుండా నమోదు చేయాలి
- ఆన్‌లైన్ ఎంట్రీ సైతం ఎప్పటికప్పుడు పూర్తిచేయాలి
- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

నవతెలంగాణ-కామారెడ్డి/నిజామాబాద్‌సిటీ



ఇంటింటికీ స్టిక్కర్‌లు అంటివేతలో ప్రత్యేకాధికారి శరత్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



నిజామాబాద్‌లో సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. సమాచారం ఉంటేనే అభివృద్ధి ప్రణాళికలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీమ్ రోజుకు కనీసం 15 ఇండ్లను సర్వే చేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లాలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఎన్యుమరెటర్స్, సూపర్వైజర్‌ల వివరాలను అంతకుముందు కలెక్టర్ వివరించారు. అనంతరం మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సమిష్టిగా పనిచేయడం ద్వారా పనులు వేగంగా పూర్తవుతాయని అన్నారు. సర్వేతో పాటు ఆన్‌లైన్ ఎంట్రీలు కూడా నిర్వహించాలని తెలిపారు.

ప్రతిచోటా కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రతీ చోట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, రైతుల సంక్షేమం దృష్ట్యా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా సన్న వడ్లు కొనుగోలుకు ప్రత్యేక సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు ట్యాబ్ ఎంట్రీలు చేయడం ద్వారా ప్రగతి కనబడుతుందని అన్నారు. సెంటర్ లో కొనుగోళ్లు చేసిన ధాన్యం ను వెంటదివెంట మిల్లులకు రవాణా చేసేందుకు లారీ ట్రాన్స్ పోర్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి తెలియజేయాలని సూచించారు.

తొలుత జిల్లాలో కొనుగోలు చేస్తున్న ధాన్యం పంట వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివరిస్తూ, జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో సన్న రకం వడ్లు కొనుగోలుకు 67 సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4466 మంది రైతుల నుండి 30629 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి లారీల్లో ఆయా రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ చేపట్టినట్టు తెలిపారు. గోనె సంచులు, ట్రాన్స్‌పోర్టేషన్, మిల్లర్ల బ్యాంక్ గ్యారంటీ, రైతులకు చెల్లింపులు, తదితర అంశాలపై వివరించారు.

అంతకుముందు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సందర్శించారు. రైతులతో ఆయన మాట్లాడారు, రైతులు పంటను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఇంటింటి సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ తీరును ప్రత్యేక అధికారి, కలెక్టర్ లు సందర్శించి, స్టిక్కర్ పై నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని రజిత, స్థానిక తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర అధికారులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువు లోపు సర్వేను పూర్తి చేయాలి

నిజామాబాద్‌సిటీ : ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ సూచించారు. స్థానిక రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన జిల్లా అధికారులతో సమావేశమై ఇంటింటి సర్వే ప్రగతిని సమీక్షించారు. ప్రతి నివాస గృహాన్ని ఎన్యూమరేటర్లు సందర్శించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో పక్కాగా కుటుంబ వివరాలు సేకరించేలా చూడాలన్నారు. ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతిరోజూ సగటున 15 ఇళ్లను సందర్శించి సర్వే ద్వారా వివరాలను సేకరించేలా చూడాలన్నారు. ఇంటింటి సర్వే, ఆన్లైన్ లో వివరాల నమోదు ప్రక్రియలను ఏకకాలంలో సమాంతరంగా చేపట్టాలని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 9 నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశామని, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను అన్నివిధాలుగా సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాల సంఖ్యకు అనుగుణంగా 3247 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి, అంతే సంఖ్యలో ఎన్యూమరేటర్లను నియమించామని, పర్యవేక్షణ కోసం 356 మంది సూపర్వైజర్లను నియమించామని వివరించారు. నిర్దిష్ట గడువులోపు సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేక అధికారి వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు తదితరులు ఉన్నారు.

మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లకు ఘన సన్మానం


డైరెక్టర్లను సన్మానిస్తున్న గ్రామ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య, కురుమే శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. వారు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా తమ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిహెచ్ రాములు, మాజీ సర్పంచ్ బాబన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రవి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న నాగయ్య కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

మండలంలోని చింతకుంట అనాథ వృద్ధాశ్రమంలో కీ.శే.బుడ్డే నాగయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు భార్య గంగామణి, కుమారుడు శేఖర్ వద్ధులకు గురువారం అన్నదానం చేశారు. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన బుడ్డే నాగయ్య ఏడాది జ్ఞాపకార్థం సందర్భంగా వద్ధులకు అన్నదానం చేసినట్లు గంగామణి కుటుంబ సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసాకొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుస్స కష్ణకుమార్ గురువారం తెలిపారు. ఆలూర్ మండలం కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో మంద ప్రతిభ, జుంబరత్ అనురామ్ మంచి ప్రతిభ కనబరిచారన్నారు. విద్యార్థుల ఉత్తమ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో సిద్దిపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో ప్రతిభ, అనురామ్ పాల్గొంటారని వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మంద ప్రతిభ, జుంబరత్ అనురామ్‌ను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాధురిని ప్రధానోపాధ్యాయులు బుస్స కష్ణకుమార్, ఉపాధ్యాయ బందం సభ్యులు అభినందించారు.

వైస్ ఛాన్స్‌లర్‌కు బిఈడి అధ్యాపకుల సన్మానం


వైస్ ఛాన్స్‌లర్‌ను సన్మానిస్తున్న బీఈడి అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ యాదగిరిరావును సారంగాపూర్‌లోని తెలంగాణ యూనివర్సిటీ బీఈడి కళాశాల అధ్యాపక బందం, కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి వి.సి.ని గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఈడి కళాశాలలోని విద్యార్థుల హాజరుశాతం, ప్రస్తుతం నడుస్తున్న కార్యక్రమం వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బీఈడి విద్యార్థుల ప్రీ ఇంటర్‌షిప్ ప్రోగ్రామ్ నడుస్తున్నందున త్వరలోనే సారంగాపూర్ ఎడ్యుకేషన్ క్యాంపస్‌ను తప్పక సందర్శిస్తారని వారు హామీనిచ్చారు. అందరూ కలిసి అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సాయిలు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, సీనియర్ ఆధ్యాపకుడు డాక్టర్ ఆర్.కరుణాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవీందర్, సువర్చల, పోలపల్లి శ్రీకాంత్, హరిత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో అమరవీరుల స్మారక వారోత్సవాలు



మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని తట్టికోటలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించారు. అనంతరం బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. భారత దేశంలో విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఎంతో మంది విప్లవకారులు తమ అమూల్యమైన నిండు ప్రాణాలను అర్పించారని వారందరినీ స్మరిస్తూ నవంబర్ 1 నుంచి వారం రోజులపాటు సంస్మరణ వారోత్సవాలను జరపాలని సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాన్ని నిర్వహించినట్టు తెలిపారు. దేశంలో దోపిడీ, పీడనలు లేనటువంటి సమాజ స్థాపనకై ఎంతోమంది ఉన్నత చదువులను, సుఖవంతమైన జీవితాలను వదిలిపెట్టి తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగాలు చేశారని కొనియాడారు. అమరవీరులు మనకందించిన పోరాట స్ఫూర్తితో వారు ఆశించిన నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమాన్ని నిర్మించడమే మనం వారికి అందించే నిజమైన నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పడాల శంకర్, బి.సాయిలు, బి.నాగమణి, బి.పాషా బేగం, డి.పోశెట్టి, అరుణ, రాజు, పోశెట్టి, సాయిలు, లక్ష్మీ శ్రీను, లక్ష్మన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపికైన రాహుల్

నవతెలంగాణ-కోటగిరి

తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఎం.రాహుల్ అనే విద్యార్థి ఎస్‌జీఎఫ్-యూ-17 ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ అబ్దుల్ ఖలీక్, పిఈటి సాయికుమార్, డిప్యూటీ వార్డెన్ ఆయాస్, పాఠశాల ఉపాధ్యాయ బందం గురువారం తెలిపారు. అలాగే ఈ నెల 15, 17వ తేదీలలో వికారాబాద్ జిల్లా, తాండూర్ మండలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్టు తెలిపారు. రాహుల్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

సర్వేలో పొరపాట్లు ఉండొద్దు

- సర్వే సిబ్బందికి సూచించిన అధికారులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్: సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఇంచార్జి ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని దూపల్లి గ్రామంలో సర్వే స్టిక్కర్లను ఇన్చార్జి ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్ పరిశీలించారు. ఒక ఇంట్లో మూడు కుటుంబాలు ఉన్నట్లయితే మూడు స్టిక్కర్లను అంటించాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి సలాం, పీఆర్టీయూ మండలాధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్: ఇంటి డోర్‌కు స్టిక్కర్‌ను అతికించిన అధికారులు

అధికారులకు సహకారం అందించాలి..

ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ఆలూర్ మండల ప్రజలందరూ అధికారులకు సహకారం అందించాలని ఆలూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర విజయ్ అన్నారు. గురువారం మండలం కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ముక్కెర విజయ్, తహసీల్దార్ రమేష్ ప్రారంభించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తుందన్నారు. అందులోనే భాగంగా ప్రజా శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తుందని ముక్కెర విజయ్ అన్నారు. ఈ సర్వేలో సామాజిక, విద్య ఉపాధి, ఆర్థిక, రాజకీయ, కుల, తదితర వివరాలను అధికారులు సేకరిస్తారని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు సర్వేను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, ములకడి శ్రీనివాస్, గంగారెడ్డి, నవనీత్, చిరంజీవి, రాజేందర్, సెక్రెటరీ రాజలింగం, కారోబార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వే పరిశీలన..

బాల్కొండ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మండల పరిధిలోని వన్నెల్.బి గ్రామంలో కొనసాగుతున్న సర్వే, స్టిక్కరింగ్‌ను ఎంపిఓ గంగమోహన్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, ఎన్యుమరేటర్స్ నటరాజ్, ఉదయ్ కుమార్, రాజేందర్, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పరిశీలించిన సీఈఓ ఉష..

కోటగిరి: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిజామాబాద్ జిల్లా సీఈవో ఉష కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక దగ్గర కూర్చొని వివరాలు స్వీకరిస్తున్నట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పౌరులను ఓపికతో వివరాలు అడిగి కుటుంబ సర్వే ఎందువలన చేపడుతున్న వివరించి వారి దగ్గర నుండి సమాచారం సేకరించాలని, కుటుంబ సర్వే ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రెంజల్‌లో..


బాల్కొండ..


కోటగిరిలో..

12, 13వ తేదీల్లో బాలోత్సవం

- విజయవంతం చేయండి

నవతెలంగాణ-మోపాల్

ఈ నెల 12, 13వ తేదీల్లో నిర్వహించే బాలోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాలోత్సవ ప్రతినిధులు నర్రా రామారావు, డాక్టర్ జయని నెహ్రూ, రామ్మోహన్‌రావు, పవన్ కుమార్, ఈవిఎల్ నారాయణ, ప్రసాదరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సంతోషంగా ఆడుతూ, పాడుతూ నేర్చుకునే స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం ఈ బాలోత్సవమని వివరించారు. జనవిజ్ఞాన వేదిక, మల్లుస్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో విద్యార్థులకు వివిధ విభాగాల్లో రెండు రోజుల పాటు వివిధ పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్ ఉంటాయన్నారు. చాలామట్టుకు విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక నాలెడ్జ్ తప్ప ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై అవగాహన, అలాగే సమాజం గురించి వారికి అవగాహన కూడా తగ్గిపోతుందని, ఈ బృహత్తర కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి వీరితో పాటు సామాజిక ఆక్టివిట్స్ సమంత రెడ్డి, డాక్టర్ కవితరెడ్డి, డాక్టర్ జయని నెహ్రూ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అలాగే మండల విద్యాధికారులు తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ చదువుల పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వ, ప్రవేట్ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించి పిల్లలను ప్రిపేర్ చేసి సకాలంలో ప్రెసిడెన్సీ పాఠశాల మోపాల్‌కు పంపాలని వారు కోరారు.


మాట్లాడుతున్న పలువురు

కార్యకర్తలు ప్రజా సమస్యలపై భాగస్వాములు కండి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్

నవతెలంగాణ-రెంజల్

మండలంలో కార్యకర్తలందరూ ఒకే తాటిపై ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించాలని, గ్రూపు రాజకీయాలు చేయకూడదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని దూపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కార్యకర్తలు ప్రజా సమస్యలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి కషి చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో వెళ్లాలని ఆయన సూచించారు. మండల అభివద్ధి కోసం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి సహాయ సహకారాలతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా సమస్యలపై స్పందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు జి.సాయిరెడ్డి, సిహెచ్.రాములు, ధనుంజయ్, జావిద్ ఉద్దీన్, ఎమ్మెల్ రాజు, రవి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య, కురుమే శ్రీనివాస్, మాజీ సర్పంచులు బాబన్న, గణేష్ జాదవ్, వెల్మల నరసయ్య, బి.రవి, భన్సియా నాయక్, షౌకత్ అలీ, అంజాద్, సోనారి గంగాధర్, ఉబేద్, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, వెంకటి, కార్తీకి యాదవ్, గైనికిరణ్, శంషొద్దీన్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోటగిరి


మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆర్మూర్‌లో నిర్వహించే మాల కుల బంధువుల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు మండలాధ్యక్షులు మిర్జాపూర్ సాయన్న తెలిపారు. గురువారం సమ్మేళన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకుల కుట్రలను ఓడిద్దాం, హక్కుల సాధనకు ఉద్యమిద్దామనే నినాదంతో ముందుకెళ్లాలని ఉమ్మడి మండలాలలోని కోటగిరి, పోతంగల్ మాల కులస్తులకు సంఘాల అధ్యక్షులకు పిలుపునిచ్చారు. యువకులు, మాల ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా స్వచ్ఛందంగా తరలివచ్చి మాలల ఆత్మగౌరవాన్ని కాపాడల్సిందిగా మాల నాయకులకు కోరారు. ఈ కార్యక్రమంలో కోటగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బ్యాగరి రాములు, జంగం సాయిలు, పాల గంగారం, కొత్తపల్లి పుప్పల సైదయ్య శివశంకర్, ఎత్తోండ క్యాంప్ తుకారం, సంజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రెసిడెన్సీ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-మోపాల్

అక్టోబర్ 26న హైదరాబాద్‌లోని విక్టరీ ప్లే మైదానంలో జరిగిన సెపక్‌తక్రా సబ్ జూనియర్ బాలుర విభాగంలో మండల కేంద్రంలోని ప్రెసిడెన్సీ పాఠశాలకు చెందిన అన్నం సాత్విక్‌రెడ్డి, అర్.భవిక్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. తమ పాఠశాల నుంచి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శమంతా మాట్లాడుతూ.. రాష్ట్ర జట్టుకు ఎంపికైన వారిని అభినందిస్తూ కేరళలో జరిగే టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పవన్ కుమార్, వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



డైరెక్టర్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన న్యాయవాది నరేందర్‌ను నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. జూనియర్ న్యాయవాదిగా ఉన్న నరేందర్, భవిష్యత్తులో అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్, సీనియర్ న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్, న్యాయవాది పిల్లి శ్రీకాంత్, నారాయణదాసు, పరుచూరి శ్రీధర్, నారాయణ, పులి జైపాల్, ఆర్ఎస్ఎల్ గౌడ్, కేశవులు, సుదర్శన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దూపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయనను గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గురువారం ఎన్నుకున్నారు.


చేప పిల్లలు పంపిణీ


చేప పిల్లలు పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదిక సమీపంలో వివిధ గ్రామాలకు చెందిన 20 కుంటలకు 4,34,700 చేప పిల్లలను గురువారం పంపిణీ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో నాణ్యమైన చేపలను పంపిణీ చేయకుండా మత్స్యకారులను మోసం చేశారని తెలిపారు. కేవలం కమీషన్ల కోసమే తుతూమంత్రంగా పంపిణీ చేశారని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తూ అలాగే వాటి సైజు 35 నుంచి 40 సెంటీమీటర్ల పొడవు ఉందని వారు తెలిపారు. అలాగే శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నాణ్యత లేని చేప పిల్లలను పంపిణీ చేయడం వల్ల మత్స్యకారులు అందరం ఎంతో ఆర్థికంగా నష్టపోయామని, కానీ ఇప్పుడున్న మన ప్రభుత్వంలో నాణ్యతతో కూడుకున్నవి మాత్రమే పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రమేష్, రాములు, ఎంపీడీవో రాములు నాయక్, ఏవో సౌమ్య, రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీ ఫోరం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నాగరంలోని గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో జాతీయ క్యాన్సర్ దినోత్సవంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నాగారం గ్రామంలో అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. క్యాన్సర్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, క్యాన్సర్ రావడానికి కారణాలు, క్యాన్సర్ బారిన పడ్డవారు.. వాటి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి నియమాలు పాటించాలనే విషయాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి పనిలో చురుకుగా పాల్గొంటున్నారని, వారి సేవలు అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ సైదా జైనబ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.జీ.లక్ష్మి, వాలంటీర్స్, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖాజాపూర్‌లో పారిశుధ్య పనులు ప్రారంభం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు గురువారం చేపట్టారు. గతకొన్ని రోజులుగా మురికి కాలువలు అస్తవ్యస్తంగా మారడంతో పంచాయతీ కార్యదర్శి శైలజ ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీలలోని మురికి కాలువలను శుభ్రం చేయించారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల బృందం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఈనెల 9న నిర్మల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు నాగిరెడ్డిపేట్ మండలం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ సబ్బాత్ కృష్ణ గురువారం తెలిపారు. మండలంలోని గోపాల్పేట్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చదువుతున్న అర్చన, కులదీప్ సింగ్ ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వెంకటరామిరెడ్డి అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

విద్యార్థినులకు కంటిపరీక్షలు


విద్యార్థినికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు కంటి వైద్యులు రవీందర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శరత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఇంటికి స్టిక్కర్లు మరవద్దు


తాడ్వాయి: ఇంటి డోర్‌కు స్టిక్కర్ వేస్తున్న అధికారులు

- రెండో రోజు కొనసాగిన సర్వే

నవతెలంగాణ-విలేకరుల బృందం

తాడ్వాయి : ఏ ఒక్క ఇంటికి స్టిక్కర్లు వేయడం మరిచిపోవద్దని సిబ్బందికి ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుటుంబ సమగ్ర సర్వేను గురువారం పర్యవేక్షించారు. ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉన్నట్లయితే అవసరమైన స్టిక్కర్లు వేయాలని ఎలాంటి తప్పులు దొరలకుండా నమోదు చేయాలని సూచించారు. మండలంలో సుమారు 9,000 కు పైగా నివాస గృహాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు స్వామి, గంగారాం, సి ఎ సత్యం పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

బాన్సువాడ(నసురుల్లాబాద్) : బాన్సువాడ పట్టణంలోని మున్సిపాలిటీ 18 వ వార్డులో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణ సర్వేను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ప్రారంభించారు. ఇంటి యజమానులకు సర్వే స్టిక్కర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, కౌన్సిలర్ కాసుల రోహిత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసిన్, మోతిలాల్, నాయకులు ఎజాస్, నర్సు గొండ, ఆఫ్రోజ్, నార్ల ఉదయ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను గురువారం రోజు ఎల్లారెడ్డి డి ఎల్ పి ఓ సురేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉన్నారు.

రామారెడ్డి : మండలంలోని ఆయా గ్రామాల్లో సామాజిక ఆర్థిక సర్వే గురువారం నిర్వహించారు. బుధ, గురువారం రెండు రోజుల్లో 8950 గృహాల్లో సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో తిరుపతిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : డోంగ్లి మండలంలోని హసన్ టాక్లి గ్రామంలో ఇంటింటా సర్వేలో భాగంగా గురువారం రెండో రోజు కుటుంబ సభ్యులు ఒకరైన అందుబాటులో ఉండాలని గ్రామ కార్యదర్శి, గ్రామ అంగన్వాడీ టీచర్, ఇతర సిబ్బంది ఇంటింటి సర్వేలో తెలిపారు. కుటుంబాలను గుర్తించిన 2 రోజుల తరువాత నుంచి రెండవ దశ సర్వే ప్రక్రియ మొదలవుతుందని సర్వే అధికారులు తెలిపారు. రెండవ దశ తేదీలు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందన్నారు. రెండవ దశ సర్వేలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులానికి సంబంధించిన 56 ప్రశ్నలు ఉంటాయని వాటికి సంబంధించిన సమాధానం ఇచ్చేవారు అందుబాటులో ఉంటే చాలని తెలిపారు. ఇంటింటా సర్వేలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

పలు జీపిలలో సర్వే పరిశీలించిన ఎంపీడీవో

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఎంపీడీవో శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని మథురతాండా, సోపూర్ గ్రామాలను ఎంపీడీవో సందర్శించారు. అనంతరం సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడి సర్వే వివరాలు తెలుసుకున్నారు. గ్రామాలలో సర్వే చేస్తున్న అధికారులకు పనితీరును ప్రశంసించారు. గ్రామాలలో పకడ్బందీగా సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయనతోపాటు ఆయా గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీ, ఇతర అధికారులు, పాల్గొన్నారు.


బాన్సువాడ: సర్వేను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్


మద్నూర్‌లో...


జుక్కల్‌లో...

ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన ప్రకాష్



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీఓ) బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్ కు గురువారం నాడు పలువురు స్థానికులు అభినందనలు తెలిపారు. ఎంపీఓగా సుదీర్ఘకాలం పనిచేసిన చోట ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని పలువురు స్థానిక నాయకులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. విధుల్లో ఉన్న గత అనుభవాలతో ఎల్లారెడ్డి ప్రజలకు ఉత్తమ సేవలందించి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

బీడీ కార్మికులకు రూ.4016 జీవనభృతి ఇవ్వాలి



ర్యాలీ నిర్వహిస్తున్న బీడీ కార్మికులు

నవతెలంగాణ-కామారెడ్డి(రాజంపేట్)

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది బీడీ కార్మికులకు షరతులు లేకుండా రూ.4016 జీవన భృతి చెల్లించాలని బిఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు డిమాండ్ చేశారు. రాజంపేట మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిద్దిరాములు మాట్లాడుతూ గత 15 రోజులుగా కామారెడ్డి నియోజకవర్గంలో వేలాదిమంది బహుజన కులాలకు చెందిన బీడీ కార్మికులు జీవన భృతి చెల్లించాలని ఆందోళనాలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగారపు ఎల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం, ఆంజనేయులు, ఎఐఎఫ్ టియు, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు వెంకట్ లక్ష్మీ అనుసూయ, కె.లింగం తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన


రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సువర్ణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గిద్ద, ఉప్పల్వాయి, ఇసన్నపల్లి, రామారెడ్డితో పాటు పలు గ్రామాల్లో గురువారం స్థానిక ఏ ఈ ఓ రాకేష్ తో కలిసి తహసిల్దార్ సువర్ణ వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో 18 మ్యాచార్‌లోపు వరి ధాన్యాన్ని ఆరబెట్టి శుద్ధి చేసి విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాలపక్షాల నిలిచిన ఉపాధ్యాయుడి సస్పెండ్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-కామారెడ్డి

నిర్మల్ జిల్లా దిలావర్పూర్ ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ప్రజాస్వామిక ఉద్యమానికి అండగా నిలిచినందుకు ఉపాధ్యాయుడు టిపిటిఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు, టి పి జె ఎ సి జిల్లా నాయకులు ఆరెపల్లి విజయ్ కుమార్‌ను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం, అన్యా యం, దుర్మార్గమని జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రతినిధులు తెలి పారు. గురువారం కామారెడ్డిలో విలేకరు ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా తెలంగాణ పీపుల్స్ జేఏసీ కామారెడ్డి శాఖ సభ్యులు వేణుగోపాల్, జి జగన్నాథం, వివెల్ నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ప్రజాస్వామ్య పునరుద్దరణ కూడా ఉందనే సంగతి మర్చిపోకూడదన్నారు. పునరుద్దరణ అంటే ఇదేనా? వెంటనే విజయ్ కుమార్ సస్పెన్షన్ ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని ప్రజా ఉద్యమాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలనీ, విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు అందరూ ఈ చర్యను ముక్త కంఠంతో ఖండించాలనీ కోరారు.

రెండు గ్రామాల మధ్య రోడ్డును పరిశీలించిన డీఈ


మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్తునూరు వజ్జపల్లి గ్రామాల మధ్య ఉన్న మెటల్ రోడ్డును తార్ రోడ్డు నిర్మాణం కోసం గురువారం డీఈ బాల్ లింగం, ఏఈ సురేష్ పరిశీలించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఈ రోడ్డును పరిశీలించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఉత్తునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వజ్జపల్లి గ్రామంలోని చత్రపతి శివాజీ విగ్రహం వరకు రోడ్డు నిర్మాణం కోసం పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వజ్జెపల్లి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎప్పటినుండో వేచి చూస్తున్నా రోడ్డు నిర్మాణం అవుతున్నందుకు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షులు గాదె చిన్నన్న ఉపాధ్యక్షులు గైని గంగాధర్ జనరల్ సెక్రెటరీ హరీష్ రావు కమలాకర్ రావు రాములు ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా హారిక

నవతెలంగాణ-తాడ్వాయి

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా హారిక గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఆర్ఐ లక్ష్మణ్ రాజంపేట్‌కు బదిలీపై వెళ్లగా కామారెడ్డి కలెక్టరేట్ నుండి హారిక తాడ్వాయికి వచ్చినట్లు తెలిపారు.

బైకు చోరీ కేసులో జైలు శిక్ష

నవతెలంగాణ-ఆర్మూర్

బైకు దొంగతనం కేసులో ఇద్దరికీ జైలు శిక్ష , 500 జరిమానా విధిస్తూ పట్టణ కోర్టు మేజిస్ట్రేట్ వేముల దీప్తి గురువారం తీర్పునిచ్చారు. గత ఎస్‌హెచ్‌వో రవికుమార్ విచారణ చేపట్టగా.. మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన గోత్రాల నాగరాజ్, జిల్లా కేంద్రంలోని బురుడుగల్లికి చెందిన మండల సాయికుమార్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్టు తీర్పు వెల్లడించారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు జయశంకర్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఒకవైపు వంగిపోయి ఉంది. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు బిల్లులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ చెడిపోతున్న విద్యుత్ స్తంభాలను సరిచేయడంలో లేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని జయశంకర్ కాలనీవాసులు కోరుతున్నారు.

పోయిన ఫోన్‌లు అందజేత



బాధితుడికి సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై

నవతెలంగాణ-బిచ్కుంద

పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు ఎస్సై మోహన్‌రెడ్డి అందజేశారు. గతంలో బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా బిచ్కుంద ఎస్సై మోహన్‌రెడ్డి సీఈఐఆర్ పోర్టల్‌లో అప్లికేషన్ ద్వారా ఐఎంఈఐ నంబర్ ఆధారంగా బాధితుల మూడు మొబైల్ ఫోన్‌లు రికవరీ చేశారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఐఎంఈఐ నంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ పోలీస్ స్టేషన్‌లో అందజేస్తే రికవరీ చేసామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో సిఈఐఆర్ పోర్టల్‌లో మీ సేవలో కూడా అప్లై చేసుకోవచ్చని తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య


మృతి చెందిన నాగమణి

నవతెలంగాణ-గాంధారి

అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధురాలి ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో చోటు చేసుకుంది.

గండివేట్ గ్రామానికి చెందిన ద్యాసబోయిన నాగవ్వ ఏ.నాగమణి (71) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది, అదే విషయమై నిన్న బుధవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఆరోగ్య నిమిత్తం సీతాయిపల్లిలో గల డాక్టర్ దగ్గరికి వెళ్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కొడుకు భాస్కర్ ఆమెను వెతుక్కుంటూ సీతాయిపల్లి వైపు వెళ్లగా అతని తల్లి యొక్క బ్యాగు, చెప్పులు పీర్ల బావి వద్ద కనపడ్డాయి. అట్టి పీర్ల బావిలో ఫైర్ సిబ్బంది సహాయంతో వెతకగా గురువారం ఉదయం 8 గంటలకు నాగవ్వ మృత దేహం దొరికింది. కొడుకు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

బాలల హక్కులపై అవగాహనా సదస్సు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని లింగంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది మాలోత్ మోహన్ సూర్య ప్రకాష్ తో మాట్లాడుతూ బాలల హక్కులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, వారి హక్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది మాలోత్ మోహన్, బాణోత్ సూర్యప్రకాష్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ నాయకునికి పరామర్శ


కాంగ్రెస్ నాయకుడిని ఓదారుస్తున్న సీనియర్ నాయకులు సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి పట్టణ మాజీ అధ్యక్షులు ఆఫీస్ పటేల్, తిమ్మారెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అలీ మాతృమూర్తి గురువారం మరణించిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అంత్యక్రియలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శి, వారికి మనోధైర్యం కల్పించారు. అంత్యక్రియల కార్యక్రమం పూర్తయ్యే చివరి వరకు అక్కడే ఉండి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిమ్మారెడ్డి గ్రామస్తులు, ఎల్లారెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

శ్రీ కాలభైరవ స్వామి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి) లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన వేడుకల పోస్టర్‌ను ఎల్లారెడ్డి ఎమ్మెలే కల్వకుంట్ల మదన్మోహన్‌రావు ఆవిష్కరించారు. ఈనెల 20 నుండి స్వామి వారి జన్మదిన వేడుకలు సంతత ధార అభిషేకం ప్రారంభమై, 24వ తేదీ అగ్నిగుండంతో ముగియున్నట్లు ఆలయ ఈవో ప్రభు రామచంద్రం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన పట్టణ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్ హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్ మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొంతం మురళి తదితరులు పాల్గొన్నారు.


టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

భూకబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గంలో ఎక్కడైనా భూకబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, నిధులు, రెవెన్యూలో భూ సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ధాన్యం సేకరణకు
విరివిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్
- కలెక్టర్‌తో కలిసి చంద్రయాన్‌పల్లి కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ.శరత్ తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్‌లతో కలిసి గురువారం ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి శరత్ తనిఖీ చేశారు. రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా, ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించినా.. రైతులు రోజుల తరబడి వేచిచూడాల్సి పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ధాన్యం తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యానికి సంబంధించి ఈసారి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు రకం, సన్నరకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని, కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ సకాలంలో పూర్తయితేనే, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాలలో గోడౌన్లను గుర్తించాలని అన్నారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 4,33,772 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేయగా, అందులో అత్యధికంగా 3.71 లక్షల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని ప్రత్యేక అధికారికి వివరించారు. 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని, ఇందులో 80 శాతానికిపైగా సన్న ధాన్యం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల నుండి సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 673 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 439 కేంద్రాలను, దొడ్డురకం ధాన్యం కొనుగోళ్ల కోసం 234 కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని అన్నారు. ప్రస్తుతం 370 కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. బోధన్, బాన్సువాడ ఏరియాలలో మరో మూడు వారాల వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగనుండగా, బాల్కొండ తదితర ప్రాంతాలలో పంట దిగుబడులు కొంత ఆలస్యంగా వచ్చినందున డిసెంబర్ 15 వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాల్సి వస్తుందని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.


ధాన్యంను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ శరత్

స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో విద్యార్థులకు సంపూర్ణ వికాసం

- స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్


స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపన దినోత్సవం నిర్వహించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సిరికొండ

స్కౌట్స్, గైడ్స్ ద్వారా విద్యార్థులకు ఉత్తమ వ్యక్తిత్వం, క్రమశిక్షణతో పాటు సంపూర్ణ వికాసానికి దోహదపడుతాయని స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్ తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా గురువారం సత్యశోధక్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాల్మన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చురుకుదనం, ఉత్సాహం, స్నేహశీలత, సహనం పట్టుదలను పెంపొందించుకొని సమాజసేవలో భాగస్వాములు కావాలన్నారు. మానవీయతతో కూడిన ఆలోచనలు ఉత్తమ సమాజ నిర్మాణానికి పునాది అవుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తుకు పట్టుకొమ్మలైన యువత వినూత్న ఆలోచనలతో పరిణతి చెందిన విజ్ఞానభావ ప్రపంచంలో ప్రగతిశీల కథానాయకులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ వనిత, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జెసిఐ ఇండియా జోన్12లో 2025 కోఆర్డినేటర్‌గా జిలకార్ నాయన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జీలకార్ నాయన్‌కు జెసిఐ ఇండియా జోన్12లో 2025 కోఆర్డినేటర్‌గా స్థానం లభించింది. హైదరాబాద్‌లో జెసిఐ ఇండియా జోన్ 12, 2025 నూతన కార్యవర్గాన్ని గురువారం ఏర్పాటు చేశారు. 2024లో ఉత్తమ జేసీఐ వారోత్సవాల కోఆర్డినేటర్‌గా ప్రతిభ కనబరిచినందుకు 2025 జోన్ అధ్యక్షులు చతుర్వేది వుటుకూరు, 2024 జోన్ అధ్యక్షులు గోవింద్ కంకాని నయన్‌కు వారోత్సవాల గ్రీటింగ్స్ కోఆర్డినేటర్‌గా స్థానం కలిపించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్ రుమల్ల, పూర్వ జాతీయ అధ్యక్షులు శిరీష్ దండు, 2025 ఎన్నికైన జోన్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, దిలీప్, సంకేత్, కార్యదర్శి జయంత్ శెట్టి, నూతన కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో చరిత్ర బోధించేందుకు అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.చంద్రిక గురువారం తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ 55 శాతం మార్కులు పొందినవారు అర్హులని పేర్కొన్నారు. నెట్, సెట్, పిహెచ్‌డి, బోధనా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు వివరించారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను కళాశాలలో ఇవ్వాలని సూచించారు. వీరికి రాత పరీక్ష, మౌఖిక పరీక్ష 9వ తేదీన నిర్వహించి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు.

మోతే ప్రభుత్వ పాఠశాలకు క్రీడా దుస్తులు వితరణ

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రముఖ క్రీడాభిమాని చేపూర్ మనోహర్‌రెడ్డి 25 జతల క్రీడా దుస్తులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని తెలిపారు. పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్, మహేందర్, గణేష్, నరసింహారావు, ఫిజికల్ డైరెక్టర్ మంచిర్యాల సురేష్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి చేస్తా

- రూరల్ సిఐగా బుక్కా శ్రీనివాస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నేరాల నియంత్రణకు కృషి చేస్తానని రూరల్ సీఐ బుక్కా శ్రీనివాస్ అన్నారు. గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉత్తర మండల రూరల్ సిఐగా బుక్కా శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సతీష్‌కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో పోలీస్ కంట్రోల్ పరిధిలో పనిచేస్తున్న బుక్క శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ ఉత్తర రూరల్ మండలం పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం సీఐ శ్రీనివాస్ ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

అర్ధరాత్రి వరకు పాన్‌షాప్ తెరిచాడు.. జైలుకు వెళ్లాడు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్‌షాప్ తెరిచి ఉంచినందుకు పోలీసులు ఓ వ్యక్తిని జైలుకు పంపారు. పోలీసులు వివరాల ప్రకారం.. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి 10:30 గంటల తరువాత షాప్ ఓపెన్ ఉంచినందుకు పాన్ షాప్ నిర్వాహకుడైన ఎండీ రిజ్వాన్‌ను గురువారం రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. అతనికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

'స్వచ్ఛభారత్, క్లీన్ హైదరాబాద్'

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

స్వచ్ఛభారత్, క్లీన్ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు రోడ్లను ఊడ్చి చెత్తను ఎత్తివేశారు. అదేవిధంగా ప్లాస్టిక్‌ను ఏరివేసి స్వచ్ఛభారత్ క్లీన్ హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు ఎన్పీఆర్డీ ఉమ్మడి జిల్లా సమావేశం

నవతెలంగాణ-బోధన్

నవంబర్ 9వ తేదిన బోధన్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఉమ్మడి జిల్లా సమావేశాన్ని నిర్వహించనున్నట్టు జిల్లా అధ్యక్షులు గైని రాములు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. గురువారం మండలం లోని పెంటాఖుర్దు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 9న గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి జిల్లా కమిటీల సమావేశం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమేష్ బాబు హాజరవు తున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. వికలాంగుల హక్కుల సాధనకు చేపట్టే భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గంగాధర్, జిల్లా నాయకులు ఈశ్వర్ పటేల్, గంగారం పటేల్, జయరాం, సోనీ, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు గైని రాములు

వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడైన విజ్ఞాన యోధుడు సర్ సివి రామన్

నవతెలంగాణ-సిరికొండ

వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా, వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడైన విజ్ఞాన యోధుడు సర్ సివి రామన్ అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. వైజ్ఞానిక రంగంలో తొలి నొబెల్ పురస్కారం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం సర్ చంద్రశేఖర వెంకట రామన్ 136వ జయంతి సందర్భంగా గురువారం సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేధించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధృవతార, భవిష్యత్ తరాల స్ఫూర్తి ప్రదాత సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సీవీ రామన్) అని అన్నారు. ఆకాశం, సముద్రం నీలి రంగు వర్ణంలో ఉండడం, పగలు నక్షత్రాలు కనబడకపోవడం వంటి చిత్ర విచిత్ర శాస్త్రీయ సందేహాలకు తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించిన అత్యున్నత ప్రతిభావంతుడని వివరించారు. కేవలం రూ.200 ఖరీదు చేసే పరికరాలతో తన ప్రయోగాన్ని చేపట్టి విజయం సాధించి ప్రతిష్టాత్మకమైన నోబెల్ పురస్కారం అందుకుని ప్రపంచానికి కాంతి పుంజంగా నిలిచారన్నారు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తిల్లో సర్ సీవి రామన్ మొదటివారని, రేపటి ప్రపంచ ఆవశ్యకతలను, సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సమూలమైన పరిష్కారాలు అందించడమే లక్ష్యంగా నవీన శాస్త్రవేత్తలు ఉండాలని నర్సయ్య ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ పరీక్ష, శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


సర్ సిపి రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

విద్యార్థులకు కంటి పరీక్షలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో అంధత్వ నివారణ సొసైటీ, ఆర్‌బిఎస్‌కే సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి పేర్కొన్నారు. కంటి వైద్య సహాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇప్పటివరకు రెంజల్ మండలంలో 8 పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఎనిమిది పాఠశాలల్లో సుమారు 40 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించామని వివరించారు. త్వరలో వారికి కంటి అద్దాలను అందజేస్తామని తెలిపారు. మరో 13 పాఠశాలలలో వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే డాక్టర్ విజయభాస్కర్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది రామకృష్ణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని అమ్రాద్ గ్రామంలో పశు వైద్య, పశు సంవర్థకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు డా.కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ వ్యాధి వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుందని, అతిజ్వరం కలిలో పుండ్లు, నోటి పండ్లు ఎక్కువగా ఉంటాయని తద్వారా పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ వినిత, జేవీఓ కల్యాణి, విఏ పాశా గంగధర్, ఓఎస్ పుష్ప, హెచ్‌ఏ మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్ రైతులు పాల్గొన్నారు.

సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో భాగంగా సర్వే చేయడానికి ఇంటింటికి వస్తున్న ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు బోధన్ డివిజన్‌లోని అన్ని మండలాల ప్రజలు, కుటుంబాల సభ్యులు సహకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డీఈవోను కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు


డీఈవోను సన్మానిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పార్శి అశోక్‌ను సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ పక్షాన కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు అశ్రాఫ్ అలీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సిఆర్పిల సంఘం జిల్లా అధ్యక్షులు అంబదాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పవిత్రన్, జిల్లా కోశాధికారి ప్రసాద్, యూసుఫ్, అలీ బాబు, సునీత, పుష్పలత, గంగాధర్, ఎబ్నైజర్ తదితరులు కలిశారు.

రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలి

- విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో ఫోరమ్ చైర్మన్ బి.నారాయణ

నవతెలంగాణ-ధర్పల్లి

రైతులు ప్రతి ఒక్కరూ కెపాసిటర్లు బిగించుకోవాలని వినియోగదారుల ఫోరం చైర్మెన్ ఎ.నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారులనుద్దేశించి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసమే కన్జూమర్ ఫోరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డిచ్‌పల్లి సబ్ డివిజన్‌లోని డిచ్‌పల్లి, ఇందల్వాయి, ఎల్లారెడ్డిపల్లి, ధర్పల్లి, సిరికొండ, గడ్కోల్ ఈ 6 సెక్షన్లు ఉన్నాయని ఆయా డివిజన్‌లలోని వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ శ్రమిస్తూ వినియోగదారుల సమస్యలు పరిష్కారంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. వినియోగదారులు ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులైన ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే తమ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు. అలాంటి కొన్ని సమస్యలు తమ దృష్టికి రాగా వెంటనే పరిష్కరించినట్టు తెలిపారు. పెద్ద సమస్యలుంటే వాటిని తమ ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రోజువారీ సమస్యలు, ఇతర సమస్యలుటే స్థానికంగా ఉన్న ఉప కేంద్రాలకు కంజ్యూమర్లు నేరుగా వచ్చి సమాచారం ఇస్తే తమ సిబ్బంది వాటిని సరిచేసే అవకాశం ఉంటుందని అన్నారు. అలాకాకుండా కొన్ని సందర్భాల్లో తమ మోటార్ల వద్ద చిన్నపాటి సమస్యనే కదా అని కొందరు రైతులు వారే చేసుకుంటున్నారని తెలిపారు. అలా చేయడం సరికాదన్నారు. కొన్ని సందర్భాల్లో సమస్య చిన్నదే అయినా పెద్ద ప్రమాదాన్ని తెచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఏడి శ్రీనివాస్, సెక్షన్ ఏఈ నాగేశ్వర్‌రావు, ఆయా సెక్షన్ల ఏఈలు చంద్రశేఖర్, పండరినాథ్, శ్రీ రామ్‌మూర్తి, శివ, ఫోరమ్ సభ్యులు, స్థానిక విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఫోరమ్ చైర్మన్ నారాయణ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

ఉచిత పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ


విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హెగ్డోలి గ్రామంలో క్లస్టర్ పరిధిలోని ఉన్న రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పథకం కింద పొద్దుతిరుగుడు విత్తనా లు ఉచితంగా రైతులకు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ పుప్పాల శంకర్, ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హన్మంతు, మండల ఎఓ శ్రీనివాస్‌రావు, క్లస్టర్ ఇంచార్జీ శంకర్, ఎఇఓ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బాల్కొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు 30 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు అందే వెంకటగిరి, సెక్రటరీ ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ కటికె శ్రీనివాస్, సభ్యులు చౌటి కిషన్, భూస రత్నాకర్, బరిగేడి మల్లేష్, అవుసలి లింబాద్రి, ద్యావతి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క కుటుంబం సర్వేలో నమోదయ్యేలా చూడాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డిఆర్డిఓ) సాయగౌడ్
- నేటి సాయంత్రంలోగా కుటుంబాల గుర్తింపు పూర్తి చేయాలి


కమ్మర్‌పల్లి : సర్వేను పరిశీలిస్తున్న డీఆర్డీఓ సాయాగౌడ్


జక్రాన్‌పల్లి : పుప్పాలపల్లిలో..


ఎడపల్లి : మంగల్‌పాడ్‌లో..

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఎడపల్లి/జక్రాన్‌పల్లి

ప్రతి ఒక్క కుటుంబం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో నమోదు అయ్యేలా చూడాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డిఆర్డిఓ) సాయగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. పలు ఇండ్లకు వెళ్లి ఎన్యుమారెటర్లు నమోదు చేస్తున్న వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాలను గుర్తించాలన్న సదుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ సర్వేలో అధికారులు కోరిన వివరాలను ప్రజలు సమర్పించి సహకరించాలని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే ఉంటే సరిపోతుందని, ఎన్యుమారెటర్లు అడిగిన వివరాలను సమర్పిస్తే సరిపోతుందని ఎలాంటి జిరాక్స్‌లు కానీ ఫోటోలు కానీ అవసరం ఉండదన్నారు. కమ్మర్‌పల్లి మండల వ్యాప్తంగా జరుగుతున్న సర్వే వివరాలను ఎంపీడీవో రాజ శ్రీనివాస్ నుంచి అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న సర్వే తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్యుమరెటర్లు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం వరకు కుటుంబాలను గుర్తించే కార్యక్రమం పూర్తి చేయాలని, అనంతరం ఇంటింటికి వెళ్లి కుటుంబ యాజమాని ఇచ్చిన సమాచారాన్ని సవివరంగ నమోదు చేయవలసి ఉంటుందన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వెంట ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, ఐకెపి ఏపిఏం కుంట గంగాధర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, తదితరులు ఉన్నారు.

ఇంటింటికి స్టిక్కర్లు..

ఎడపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుటుంబ కులగణన ఇంటింటా సర్వే నిర్వహించేందుకు గానూ అధికారులు ప్రతీ ఇంటింటికి స్టిక్కర్లను గురువారం అతికించారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈనెల 9 నుంచి ఇంటింటి సర్వే చేపడుతున్నట్టు ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, తహసీల్దార్ ధన్వాల్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎనిమినేటర్స్‌కు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో శంకర్ కోరారు.

పుప్పాలపల్లిలో ముమ్మరంగా ఇంటింటి సర్వే..

జక్రాన్‌పల్లి : మండలంలోని పుప్పాలపల్లి గ్రామంలో ఇంటింటి సర్వే ముమ్మరంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి పుప్పాలపల్లి గ్రామంలో ఎన్యుమరేటర్స్ ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సమగ్ర సర్వే స్టిక్కర్లను ప్రతి ఇంటికీ అతికి వేశారు. ఈనెల 9 నుంచి కుటుంబ సమగ్ర సర్వే పూర్తి స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, ఐకెపి సిసి భాజన్న, వివోఏ కవిత, మేటు ప్రవళిక పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు


ప్రమాదానికి కారణమైన బస్సు

నవతెలంగాణ-ఎడపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఎడపల్లి సమీపంలో గల పెట్రోల్ బంక్ వద్ద చోటు చేసుకుంది. ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పల్లికొండ సాయిలు అలియాస్ గంగాధర్ ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఎడపల్లి సమీపంలో గల పెట్రోల్ బంక్‌కు వెళ్తున్న సమయంలో నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వస్తున్న మహారాష్ట్ర బస్సు ద్విచక్ర వాహనాన్ని అదుపు తప్పించేందుకు ప్రయత్నంలో బస్సు ముందు భాగం ఢీకొనడంతో గంగాధర్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికలు పోలీసులు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించారు. గాయపడ్డ వ్యక్తిని బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. బాధితుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యంతో ప్రాణాలను కాపాడుతున్నారు

- పిఎంపి జిల్లా అధ్యక్షులు పులగం మోహన్


పూజా కార్యక్రమంలో పాల్గొన్న పీఎంపీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పీఎంపీలు వైద్యంతో ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నారని పిఎంపి జిల్లా అధ్యక్షులు పులగం మోహన్ అన్నారు. గురువారం పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నగరంలోని చాత్తాద వైష్ణవ సంఘం సుభాష్‌నగర్‌లో ధనమంతరి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎంపి జిల్లా అధ్యక్షులు పులగం మోహన్ పాల్గొని మాట్లాడారు. వైద్యులు ప్రాణాలు పోసేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవివర్మ, జాయింట్ సెక్రటరీ రాములు, పురుషోత్తం, నిజామబాద్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, వివిధ మండలాధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


చెక్కును పంపిణీ చేస్తున్న సత్యనారాయణ

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 11 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయి. గురువారం జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, బోధన్ ఏంసి డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాషా బాయ్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డీఈవో అశోక్‌కు అభినందనలు


డీఈవోను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన అశోక్‌ను బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. మన జిల్లా వాసి మనకు డీఈవోగా రావడం అభినందనీయమన్నారు. కుల గణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. పదో తరగతి ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడానికి ఉపాధ్యాయులు కష్టపడతారని డీఈవో అశోక్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రవికుమార్, అసోసియేటేడ్ అధ్యక్షులు ఎ.మోహన్, గౌరవ అధ్యక్షులు కొట్టూరు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జె.శ్రీనివాస్, విజయ్ కుమార్, రామకృష్ణ, బిసిటియు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పనులను పరిశీలించిన ఏఈ


పనులను పరిశీలిస్తున్న ఏఈ

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ)లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా రూ.17.50 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం తాగునీటి సౌకర్యం కోసం నిర్మించే ట్యాంకు, కిచెన్ షెడ్ నిర్మాణం కోసం చేపట్టబోయే పనులను పరిశీలించారు. మిగిలిన మరమ్మతుల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వారివెంట హెచ్‌ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు నగేష్ బాబు, నాయకులు మారయ్య, రాములు, ఇంద్రకరణ్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని కొల్లూరు పిపిసి సెంటర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఓ శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ సంపత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం, మాజీ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-బాల్కొండ

కిసాన్‌నగర్ గ్రామంలోని జలాల్‌పూర్ ఎక్స్‌రోడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ శ్రేణులు గురువారం పాలాభిషేకం చేశారు. కిసాన్‌నగర్ ఎక్స్‌రోడ్డు నుంచి జలాల్‌పూర్, నాగపూర్ ఎక్స్‌రోడ్డు వరకు రూ.2కోట్ల 42 లక్షల డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయించినందుకు నాలుగు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగభూషణం, మాజీ జెడ్పిటిసి సభ్యులు లావణ్య వెంకటేష్, నాగపూర్, కిసాన్‌నగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈపీ నారాయణ, రామ్ రాజ్ గౌడ్, ఇత్వార్పేట్ మాజీ సర్పంచ్ మండల గంగారాం, జలాల్‌పూర్ మాజీ సర్పంచ్ కల్పన అనిల్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రుణాలు తిరిగి చెల్లించాలని వేధింపులు

- బ్యాంకు ఎదుట అర్ధనగ్నంతో నిరసన


అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న బాధితుడు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని కెనరా బ్యాంకు ప్రధాన శాఖ ఎదుట జనార్ధన్ అనే బాధితుడు అర్ధనగ్నంగా కూర్చోని నిరసన తెలిపాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని వినాయక్‌నగర్‌కు చెందిన జనార్ధన్ కెనరా బ్యాంక్‌లో పలు దఫాలుగా వ్యక్తగత రుణాలను పొందాడు. అందుకు డబ్బులను నవీన్ (నందిపేట్) ఏజెంట్ ద్వారా చెల్లింపులు చేశారు. ఐతే ఇటీవల తన సిబిల్ స్కోర్ పడిపోవడంతో ఏజెంట్‌ను నిలదీయగా ఇంకా రుణాల తాలుకు డబ్బులు చేల్లిస్తే గానీ.. రుణాలు రావంటూ నవీన్ బాధితుడిని బెదిరించసాగాడు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా డబ్బులు చెల్లిస్తానని ఒప్పందం రాసుకుని తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ వంశీని వివరణ కోరగా.. బ్యాంకులో క్లియరెన్స్ ఉన్నాయని, ఏజెంట్ ద్వారా జరిగిన లావాదేవీల విషయంలో విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్నా

- డీసీసీ రేసులో ఉన్నా..
- కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్



నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్నానని, ప్రస్తుతం డిసిసి రేసులో ఉన్నానని కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్ తెలిపారు. గురువారం నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గం నుంచి రాష్ట్రంలో, జిల్లా స్థాయిలోనూ నాకు ఎలాంటి పదవులు రాలేదు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన 24 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేర్పించి మున్సిపల్ చైర్పర్సన్ పదవిని కాంగ్రెస్ పార్టీ దక్కించుకోనేలా చేశాను. పట్టణంలో నెలకొన్న సమస్యలపై వెంటనే స్పందిస్తూ సేవలు అందిస్తున్నాను. జిల్లాతో పాటు ఆర్మూర్ నియోజకవర్గంలో మెజారిటీ కులమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి అధ్యక్ష పదవిని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకత్వానికి కోరాను. రాష్ట్ర జిల్లా స్థాయిలో నియోజకవర్గానికి ఎలాంటి పదవులు లభించలేదు. జిల్లా అధ్యక్షునిగా తనను నియమించాలని కోరుతున్నాను.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బోధన్ సహాయ కార్మికశాఖ అధికారి నరేంద్ర రాజుకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత 3 నెలల కాలం నుంచి ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలు నిలిపివేయడం వలన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్ సేవలు నిలిపివేయడం వలన సంవత్సరంలోపు మ్యారేజ్ గిఫ్ట్, మెటర్నిటీ బెనిఫిట్‌లు క్లయిమ్స్ లాంటివి పొందడానికి ఇబ్బందులు అవుతున్నాయని వాపోయారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి సంవత్సరం దాటినా.. వారి సమయం పొడిగించాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుర్తె లింగం, గంగాధర్, శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అంశంపై మేధావులు ఆలోచించాలి

- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్


ఎన్నికైన ఎస్సీ క్యాస్ట్ ఫెడరేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మాదిగ, మాలలతోపాటు వాటి ఉప కులాల మేధావులు, విద్యావంతులు ఎస్సీ వర్గీకరణ అంశంపై శాస్త్రీయంగా ఆలోచించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజంలో ఎస్సీ ఎస్టీ మత మైనారిటీలు అగ్రకులపేదలైన బహుజన ప్రజలు 93శాతం ఉన్నారని తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా ఉంటే బహుజనులే శాశ్వత పాలకులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, అన్నాభావు సాఠే మాదిగ సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ గాయక్వాడ్, నగర ప్రధాన కార్యదర్శి జి.గంగాశంకర్, బహుజన శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ ఆశా బాయి పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ క్యాస్ట్ ఫెడరేషన్- ఎస్సీ సీఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా కోలే ఆశాబాయి, అధ్యక్షురాలుగా పద్మిని వాగ్మారే, ఉపాధ్యక్షులుగా బదాయి రుచిత, జి.గంగాశంకర్, ప్రధాన కార్యదర్శి ఎస్.శివ కుమార్, మరో తొమ్మిది మంది కమిటీ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

జోనల్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజర గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 11 నుంచి 14 వరకు నిర్వహించనున్న పదవ జోనల్‌స్థాయి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ విజయలత కోరారు. జోనల్ పరిధిలోని నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల్ 14 బాలికల గురుకులాలకు చెందిన 1190 క్రీడాకారులు జోనల్ క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్టు తెలిపారు. మూడు జిల్లాలకు చెందిన డీసీవోలు జెడ్‌ఓలు, మల్టీ జోనల్ ఆఫీసర్లతో పాటు 14 గురుకులాల ప్రిన్సిపాల్స్, పిఈటిలు, పీడీలు, కేర్ టేకర్లు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉదయ్ శీల, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, పేటీ ఎం.లత తదితరులు పాల్గొన్నారు.

